ప్రజాశక్తి

సోమవారం 21 ఆగస్టు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నేడు ఎపిఎన్‌జిఒ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

- హాజరుకానున్న సిఎం జగన్
- ఐజిఎంసి స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న రఘురాం, అధికారులు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 21వ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశం జరగనుంది. దీనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంతో పాటు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌చార్జ్ పోలీస్ కమిషనర్, ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్‌కుమార్ ఆదివారం పర్యవేక్షించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పార్కింగ్ ప్రదేశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలకు లాఅండ్‌ఆర్డర్, ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకూడదన్నారు. భద్రతాపరంగా చిన్న లోపాలకు కూడా ఆస్కారం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవాంఛనీయ సంఘనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు ఆయన ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎన్జీవో సంఘం నాయకులు బి శ్రీనివాసరావు, కేవి శివారెడ్డి, విజయవాడ సబ్‌కలెక్టర్ అదితి సింగ్‌తో పాటు పోలీసు అధికారులతో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిసిపి రవీంద్రబాబు, డిసిపి అజిత వేజెండ్ల, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, సిఎస్‌డబ్ల్యు డిసిపిలు ఏబిటిఎస్ ఉదయ రాణి, బి రామకష్ణ, ఏడిసిపి సిహెచ్‌లక్ష్మీపతి, ట్రాఫిక్ ఏడిసిపి డి ప్రసాద్, ఏసిపిలతో పాటు వివిధ శాఖల అధికారులు, ఏపి ఎన్జీఓ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కృష్ణాలోకి యువగళం

- విజయవాడలో ముగిసిన లోకేష్ పాదయాత్ర
- పలు సమస్యలపై వినతులు
- నిరుద్యోగ సమస్యపై యువత నిరసన

తూర్పులో సాగుతున్న పాదయాత్ర

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న నారా లోకేష్ పాదయాత్ర ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ముగిసింది. ఆదివారం రాత్రికి పాదయాత్ర కృష్ణాజిల్లా పెనమలూరులోకి ప్రవేశించింది. ముందుగా విజయవాడ బృందావన్ కాలనీ ఎ కన్వెన్షన్ సెంటరన్ వద్ద నుండి తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఆదివారం కావడంతో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చారు. దీనితో పాదయాత్ర కొంత నెమ్మదిగా సాగింది. సాధారణంగా షెడ్యూల్ ప్రకారం గంటన్నరలో తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర ముగియాల్సి ఉండగా సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగింది. లోకేష్‌కు సంఘీభావంగా యువతీ (మిగతా 6లో)



వినతిపత్రం అందజేస్తున్న ట్రాన్స్‌పోర్టు రంగ నాయకులు

నా ప్రయాణం ఇక టిడిపితోనే

చంద్రబాబును కలిసిన యార్లగడ్డ

...వార్త 6లో

విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విద్యా వ్యతిరేక విధానాలను విద్యార్థులు ఐక్యంగా ఉండి తిప్పికొట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ పిలుపునిచ్చారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. అధికారంలోకి రాకముందు జగన్మోహన్‌రెడ్డి అనేక హామీలు విద్యార్థులకు ప్రకటించారని, నాలుగేళ్ల అయినా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన పీజీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ఎందుకు వర్తింపజేయడంలేదని ప్రశ్నించారు. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి (మిగతా 6లో)

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

చేపల వినియోగం పెంపునకు చర్యలు

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ నాగరాజ

ప్రజాశక్తి-విజయవాడ

ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర (చేపలు తినండి...ఆరోగ్యంగా ఉండండి) అనే నినాదంతో మత్స్యసంపద అభివృద్ధి, వినియోగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, దీనిని విజయవంతం చేసేందుకు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ (డిడి) ఎ.నాగరాజ తెలిపారు. సగటు మనిషికి అవసరమైన ప్రొటీన్, పోషక విలువలు, మాంసకృతులు కలిగి, కొవ్వు పెరగకుండా ఎలాంటి హానికరం లేని ఏదైనా మంచి ఆహారం ఉందంటే అది ఒక్క చేపలోనే లభ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఏడాదికి సగటున ఏడు నుంచి ఎనిమిది కిలోల చొప్పున చేప వినియోగం ఉంటే దానిని 25 నుంచి 30 కిలోల వరకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఫిష్ ఆంధ్రా స్కీమ్ కింద పరిశుభ్రమైన వాతావరణంలో షాపులు ఏర్పాటు చేసి, ఎక్కడికక్కడ వివిధ పద్ధతుల ద్వారా చేపల విక్రయాన్ని పెంచడంతో పాటు ఫిష్ కర్రీ, ఫ్రై పాయింట్స్‌ను విస్తృత స్థాయిలో ఏర్పాటుకు, ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సబ్సిడీల రూపంలో బ్యాంక్‌ల ద్వారా పెట్టుబడుల మంజూరుకు చర్యలు

తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనా స్కీమ్ (పిఎంఎంఎస్‌వై) కింద 2020-21 నుంచి వివిధ స్కీమ్స్ కింద కేంద్ర ప్రభుత్వం సబ్సిడీల రూపంలో పెట్టుబడుల సహాయం చేస్తుందని తెలిపారు. మత్స్యసంపద అభివృద్ధి, వ్యాపారం, వినియోగం, ప్రభుత్వాల చర్యలు తదితర అంశాలు డిడి 'ప్రజాశక్తి'కి తెలిపారు.

ప్రశ్న: 'ఫిష్ ఆంధ్రా' ఉద్దేశాన్ని వివరించగలరు?

జవాబు : మంచి పోషక విలువలు కల్గిన సగటు చేప వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం వివిధ రూపాల్లో కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మత్స్య సంపదలో మన రాష్ట్ర తలసరి వినియోగం (మిగతా 6లో)

ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు రాజీవ్ ఘనతే

ప్రజాశక్తి - మైలవరం : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 79 జయంతి ని బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శీలం రామకష్ణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కామ శ్రీను, జిల్లా కార్యదర్శి పెసరమల్లి శ్యాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు రాజీవ్ భవన్ లో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 79వ జయంతిని కాం గ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి, టెలి కమ్యూని కేషన్ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని,18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి పంచాయితీ రాజ్ వ్యవస్థలో 73,74 సవరణల ద్వారా విప్లవాత్మక మా ర్పులతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వల్లెపోటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జీవన్ బాబు, బొడ్డు ప్రకాశరావు, గంజ కష్ణ మోహన్, తాటికొండ విజయలక్ష్మి, వేములపల్లి అ నురాధ, ఇమ్మనేని శ్రీనివాసరావు, తాళ్ళ సురేష్, గంధం శ్రీనివాసరావు, యద్దనపూడి రాములు, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొర్రా కిరణ్ తదితరులు

నందిగామలో

తిరువూరులో...

విరాళం ఇచ్చిన దాతలు

విరాళం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగర వాస్తవ్యులు శ్రీ శాంతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కొల్లి క్రాంతి కిషోర్ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గో సంరక్షణకు విరాళంగా రూ.10 వేలు అందజేశారు. స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో వెండి తాపడం నిర్మాణానికి గానూ తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం మండలం ఏనుగు మహల్ గ్రామానికి చెందిన శ్రీ శాంభవి పీఠాధిపతి మిరియాల శేషగిరిరావు శర్మ లక్ష్మీ దంపతులు రూ.10 వేలు, విజయవాడ శాంతి న్యూరో సెంటర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కొల్లి క్రాంతి కిషోర్ దంపతులు గోవుల సంరక్షణకు రూ.10 వేలు, గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన భావన, హనుమంతరావు, శివనందిని దంపతులు అమ్మవారికి 8 గ్రాముల బంగారపు గొలుసును ఆదివారం విరాళంగా ఆలయ ఛైర్మన్ చెన్న కేశవరావుకు అందించారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు.

మట్టి వినాయకుడినే వాడాలి

ప్రజాశక్తి -నందిగామ : వినాయక చవితికి పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు మాత్రమే పూజలకు ఉపయోగించాలని నందిగామ ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముద్రించిన మట్టి వినాయకుల బొమ్మలు వాడాలని కోరుతూ పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ ముద్రించిన 10 వేలు కరపత్రాలను శనివారం నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ మట్టి బొమ్మలు వాడటం వల్ల జన వనరులకు మేలు జరుగుతుందన్నారు. వలస పక్షులు వస్తాయని, వక్ష సంపద పెరుగు తుందన్నారు. అన్ని గ్రామాలు, చెరువులు, నదులు మంచి నీటితో కలకల లాడుతాయి అని, నీటి స్వచ్ఛత పెరుగుతుందని, మన సంస్కృతి సాంప్రదాయాలకు దగ్గరగా ఉంటుందని తెలిపారు.

9న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నందిగామ 16వ అదనపు జిల్లా న్యాయస్థానం జడ్జి, నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ వి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పెండింగ్లో ఉన్న కేసులు పరిష్కారం కు సుముఖంగా ఉన్నవి, తమ న్యాయవాది ద్వారా కక్షిదారులు ఇరు పార్టీల వారు హాజరై రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవచ్చున్నారు .

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వినూత్న ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వచ్ఛ సర్వేక్షణ్‌పై పశ్చిమ నియోజకవర్గంకు చెందిన తెలుగుదేశం పార్టీ 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) తన ద్విచక్ర వాహనానికి ఫ్ల కార్డు కట్టుకుని వినూత్న ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ "సర్వేక్షణ్" - అనేది గ్రామాలు, నగరాల్లో పరిశు భ్రత, పరిశుభ్రతపై వార్షిక సర్వే. జరుగుతుందన్నారు. భారతదేశం అంతటా ఇది స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా భారతదేశాన్ని పరిశుభ్రంగా, బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చాలని లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేలో మన విజయవాడ నగరానికి మొదటి ర్యాంక్ సాధించేలా విజయవాడ ప్రజలందరూ కూడా పరిశు భ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి వినూత్న ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో రౌడీ షీటర్లకు నందిగామ పోలీసు స్టేషనులో ఆదివారం నందిగామ సిఐ హనీష్ కౌన్సిలిం గ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ మాట్లాడుతూ రౌడీ షీట్ ఓపెన్ అయినందుకే మీరు ఇక్కడికి వస్తున్నారు. రౌడీ షీటర్లు జాగ్రత్తగా ఉండాలని, మీపై నిఘా పెంచాం ఏదైనా గొడవల్లో కానీ గొడవలు పక్కన నించున్న గొడవలు ప్రోత్సహించిన కానీ మీపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. అర్ధరాత్రి సమయంలో బయట కనిపిస్తే సహించం అని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లను గుర్తించి డిసెంబర్ నెలలో అధికారుల సూచనల మేరకు రౌడీ షీటర్లు తొలగిస్తామని తెలిపారు.

నందిగామలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ హనీష్

పొలాలకు మంచినీటి ట్యాంకర్లు

ప్రజాశక్తి - నందిగామ : ఎంపి కేశినేని నాని మంచినీటి ట్యాంకర్లు మిర్చి పొలాలకు వాడుతున్నారు. నందిగామ మండలం కొండూరు గ్రామ పంచాయతీకి ఎంపి నిధుల నుంచి ఇటీవల నందిగామ నియోజకవర్గంలోని 17 గ్రామాల కు మంచినీటి ట్యాంకర్‌లు కేటాయించారు. ఈ ట్యాంకర్లను నాలుగు రోజుల క్రితం నందిగామ శాసన సభ్యులు చేతుల మీదుగా నందిగామ ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో పంపిణీ చేశారు. వీటిలో కొండూరు గ్రామ పంచాయతీకి ఒక ట్యాంకర్ కేటాయించారు. ఈ ట్యాంకర్ ద్వారా గ్రామంలో ప్రజలకు మంచినీళ్ళు పంపిణీ చేయవలసి ఉంది. అయితే లక్ష్యం మరిచిన పంచాయతీ అధికారులు, ఈ ట్యాంకర్లతో పొలాల్లో మిర్చి పంటలకు నీళ్ళ పంపిణీ చేస్తున్నారు.

ఎంపి కేశినేని నాని మంచి నీటి ట్యాంకర్‌ను మిర్చి పొలంలో నీళ్ళు పెడుతున్న దృశ్యం

స్థానిక మహిళల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన నాయకులు పోతిన మహేష్

వైసిపి నిర్లక్ష్యం వల్లే కొండ ప్రాంతాల్లో సమస్యలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైసిపి పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్లే కొండ ప్రాంతాల్లో కొండంత సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ విమర్శించారు. ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా ఆదివారం 35వ రోజు 55వ డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్ ఆధ్వర్యంలో వించిపేట కొప్పుల వారి స్ట్రీట్, జండా చెట్టు సందు నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ర్యాంపులు ఏర్పాటు చేయాలని, మెట్ల మార్గం బాగు చేయించాలని, త్రాగునీటి పైప్ లైన్ల లీకేజీలు మరమ్మత్తులు చేయించాలని అనేకమంది మహిళలు మాకు తెలియచేశారని చెప్పారు. తాగునీరు కూడా సరైన సమయంలో రావడం లేదని, దీనిపై అనేకసార్లు స్థానిక కార్పొరేటర్ పూర్ణచంద్రరావుకి ఫోన్ చేసిన స్పందించడం లేదని స్థానికులు తమతో చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, మొబీనా, అల్లం నాగ రమేష్,బొబ్బూరి కొండలరావు, భరత్, స్టాలిన్ శంకర్, కొరగంజి వెంకట రమణ, ఏలూరు సాయి శరత్, పొట్నూరి శ్రీనివాసరావు, రాము గుప్తా, లింగం శివప్రసాద్, బుట్టా సాయి, సావింగ్కార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మునేరులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రమాదవశాత్తు మునేరులో పడి కల్లు గీత కార్మికుడు మతిచెందిన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన యేసు ఎలమంద(75) రోజువారీగా ఈ నెల 17న కల్లుగీయటానికి తాళ్లల్లోకి వెళ్లారు. సాయంత్రం వరకు తిరిగి రాలేదు. కుటుంబీకులంతా పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి యేసు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం మునేటిలో తేలియాడుతున్న మృతదేహాన్ని యేసుదిగా గుర్తించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

యువగళం పాదయాత్రకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి కంచికచర్ల : విజయవాడకు చేరిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు నందిగామ నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గుంటూరు జిల్లా నుండి లోకేష్ పాదయాత్ర శనివారం సాయంత్రం విజయవాడ ప్రకాశం బ్యారేజి గుండా ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు నందిగామ, చందర్లపాడు మండలాల ప్రత్యేక వాహనాల్లో నెహ్రూ సెంటర్‌కు చేరుకున్నారు. కంచికచర్లలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు తదితరులతో కలిసి ర్యాలీగా విజయవాడకు తరలి వెళ్లారు.

సభ్యత్వ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గంలోని 11వ డివిజన్ అధ్యక్షురాలు పాశం సుజాత, దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సూచనల మేరకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిసెట్టి వాసు చేతుల మీదుగా జన సైనికులకు సభ్యత్వ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేయాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి అనిత, రామాయణపు కోటి, 11వ డివిజన్ జనసైనికులు పాల్గొన్నారు.

కిట్లు అందజేస్తున్న అమ్మిసెట్టి వాసు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
సోమవారం 21 ఆగస్టు 2023

పాలనా విధానాన్ని ప్రశ్నించిన యోధుడు

• గద్దర్ సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : రాజ్యాధికారం ఉద్యమం తొలి దశలో తుపాకీ గుండుతో, మలి దశలో ప్రజల ఓటుతో వస్తుందని గద్దర్ నమ్మారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు. దళిత జేఏసీ అధ్వర్యంలో పీడత ప్రజల గొంతుక ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ ఆదివారం స్థానిక గాడెల్లి కళ్యాణ మండపంలో దళిత జేఏసీ అధ్యక్షులు జక్కుల ఆనందబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్) ప్రొఫెసర్ సి కాశీం సభలో పాల్గొని గద్దరుకు నివాళులు అర్పించారు. తొలుత స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డప్పు కళాకారుల నత్యాలు, ఆట ఉదయ భాస్కర్ బందంచే అభ్యుదయ గేయాలు, సాంస్కతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ సకల సంపదలు ఉన్న దేశంలో దరిద్రం ఎట్లుందో చూడండంటూ పాలకులను, పాలన విధానాన్ని ప్రశ్నించిన పోరాట యోధుడు గద్దర్ అని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో సాధారణ సాహిత్యంతో పాటలు రాసి పాడిన విప్లవకారుడు, గాయకుడు, వాగయ కారుడన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రులను సైతం తన పాటలతో ప్రశ్నించారన్నారు. నెలరోజులు సమయమిస్తే ప్రభుత్వాన్ని కూల్చేస్తానంటూ సవాలు విసిరిన పోరాట యోధుడన్నారు. ప్రొఫెసర్ సి కాశీం మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడి

నివాళులర్పిస్తున్న విక్టర్‌ప్రసాద్, తదితరులు

అమరుడయ్యారన్నారు. జీవితంలో 45 ఏళ్ళు ఉద్యమంలో గడపడం ఒక అరుదైన పని అని చెప్పారు. దోపిడీ, అంటరాని తనం, అసమానతలు పోయి సమసమాజం ఏర్పాటుకు పాటలు పాడారన్నారు. పీడిత ప్రజల కోసం జైల్లో, 1980 నుండి 90 వరకు అజ్ఞాతవాసంలో ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడు గద్దరుపై కాల్పులు జరిగాయని అలాంటిది గద్దర్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు స్వయంగా చంద్రబాబు రావటంతోనే అర్థమౌతుందని గద్దరుకి ప్రజలలో ఎంత అభిమానం, ఆమోదం ఉందొనన్నారు. సమసమాజ నిర్మాణం ఆయన ఆశయమని దానిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ మున్సిపల్ చైర్మన్ సలార్ దాదా, జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిపిఐ నాయకులు లింగం పిలిఫ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, బిఎస్పి నాయకులు బాలాజీ, లాయర్ కొండపల్లి వేణు, గాడెల్లి డేవిడ్ శామ్యూల్, బందెల థామస్ నోబుల్, భూపతి అంబేద్కర్, కుంపటి జయకర్, కొక్కిలిగడ్డ శరత్ కుమార్, వేము కోటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాదులు అమరేశ్వరరావు, జితేంద్ర, గంద్రపు సీనయ్య మాస్టారు, చుక్కా రవి, మద్దెల పాండురంగారావు, అరిగెల సురేష్, చింతకుంట ఆదిశేషు, కార్పొరేటర్లు సతీష్, రమేష్, తదితర పార్టీల నాయకులు దళిత జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

గద్దర్ సేవలు మరపురానివి : సాహితీ స్రవంతి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజాగాయకుడు వాగ్గేయ కారుడు, విప్లవాకారుడు, గుమ్మడి విఠల్ రావు(గద్దర్) సేవలు మరపు రానివని పలువురు కవులు, సాహిత్యాభిమానులు నివాళులర్పించారు. ఆదివారం రాత్రి స్థానిక సి ఐ టి యు కార్యాలయం లో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభకు సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి కార్యదర్శి జి. మాల్యాద్రి, సాహిత్యాభిమానులు కె. గాంధీబాబు, భానుమతి, వసుధబసవేశ్వరరావు, అవిర్నేని వెంకటేశ్వరరావు, పీటర్, సింగవరపు రాంబాబు, నవ్యాంధ్ర దళిత సేన అధ్యక్షులు కొమ్ముల సురేష్, వంగా వంశీ (గజల్)తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని చల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్య క్షుడు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో చల్లపల్లిలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ పార్కు వద్ద ఉన్న రాజీవ్ విగ్రహాన్ని సుందరీకరించి పునః ప్రారంభం చేశారు. పీసీసీ జనరల్ సెక్రటరీ ధనేకుల మురళీ మోహన్, పీసీసీ అధికార ప్రతినిధి వింతా సంజీవరెడ్డి, మొవ్వా మోహనరావు, లీగల్ సెల్ నాయకులు సోమశేఖర్ లు పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళు లర్పించారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆది రామ్మోహన్ రావు, కోసూరు రామాంజనేయులు, మిరియాల లక్ష్మీనారాయణ, కొండేటి భాస్కరరావు, జగ్గారపు బాబూరావు, చల్లపల్లి వెంకటేశ్వరరావు, షేక్ మహబూబ్ సుభానీ, ప్రముఖులు దాసి సీతారామరాజు, చోడాబత్తిన ఆదినారాయణ, నర్రా సాయిబాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, రాయపాటి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు. రాజీవ్ జయంతిని సద్భా వనా దివస్‌గా జరుపుకోనుండటంతో దాసి సీతారామరాజు సద్భావనా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

రాజీవ్‌గాంధీకి నివాళు లర్పిస్తున్న నాయకులు

బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించండి అంటూ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ ఈ నెల 25న చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బస్సు యాత్ర పోస్టర్‌ను సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ఎస్‌టియు కార్యాలయంలో నియోజక వర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో విశాఖ నుండి తిరుపతి వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర పోస్టర్‌ను జిల్లా ఇన్‌చార్జి టి.తాతయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సి.హెచ్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎం.విజయకుమార్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీలో సాయికుమార్‌కు అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం మండలం డావాజిగుడెం గ్రామానికి చెందిన డి.జి.ఎం.ఎన్.సాయి కుమార్ కి ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ అకాడెమీ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో ప్రథమ బహుమతి లభించింది. ఎన్టీఆర్.జిల్లా గుణదల రోటరీ ఆడిటోరియంలో రాష్ట్ర కో.ఆపరేటివ్ అండ్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ సలహాదారుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర 6వ బెటాలియన్ కమాండెంట్ కేవి.ఎస్.వి.సుబ్బారెడ్డి, మరి కొందరి అతిధుల చేతుల మీదుగా అవార్డ్, మెడల్,సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ సాయి మాట్లాడుతూ తనకు జాతీయ స్థాయిలో మొదటి అవార్డు రావడానికి కారణమైన ఫోటోగ్రాఫర్స్ అకాడెమీ నిర్వాహకులకు,తోటి మిత్రులకు, పెద్దలకు,శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీచ్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి , ధర్మ కర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ఏర్పాట్లు పరిశీలించారు.

బాల్య వివాహాలు చట్టవిరుద్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి : బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని చల్లపల్లి గ్రామ పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాల్య వివాహ నిషేధ చట్టం- 2006 గురించి సామాన్య ప్రజలకు అవగాహన కలిగిస్తూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ, గ్రామ సచివాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రాంతాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వానపాములలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని వానపాముల కళ్యాణ మండపంలో ఆదివారం అన్ని వ్యాధులకు ఉచిత వైద్య శిబిరమును మార్పు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆ ట్రస్ట్ అధినేత రావూరి సాదిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆ గ్రామ మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 65 మంది వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందినట్లు సాదిక్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత, రావూరు సునావ్, మహాలక్ష్మి, రావూరి పెద్ద కోటేశ్వరరావు, రావురి చిన్న కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో నేడు 'స్పందన'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సెక్షన్ పరిధిలో న్యూ లైన్ ఏరెక్షన్ వర్క్ నిమిత్తం 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్ లో ఈనెల 21న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.కొండపావులూరు. పురుషోత్తపట్నం. ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపవేస్తామని, వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

మిల్లెట్ ఫుడ్‌కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : అనారోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం, ఆరోగ్యాన్ని రక్షించుకునే వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టు ఉపయోగ పడుతుందని గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ) అన్నారు. ఆదివారం ఏలూరురోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టును బాబ్జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి కోదండరామయ్య, పాలడుగు నానారావు, పైడిముక్కల వంశీ, రేమల్లి నీలాకాంత్, తిరువీధి సుబ్బారావు, టి.ప్రవీణ్‌జయకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఉయ్యూరు : టీచర్ పద్మగా పేరున్న ఆమె ఇక లేరు అనే మాట బాధ కలిగిస్తుందని యూనియన్ జిల్లా నాయకురాలు సువర్ణ లత ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యం తో బాధపడుతుందని అంగన్‌వాడి టీచర్స్ హెల్పర్ల వర్కర్ సీనియర్ నాయకులు పద్మావతి మృతికి సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉయ్యూరు నాయకురాలు గంగారత్నం, పద్మ రవణమ్మ, గంగాభవాని, ఇందిరా, హెల్పర్లు, టీచర్లు పాల్గొన్నారు.

పద్మావతి భౌతికకాయానికి పూలమాలలు వేస్తున్న సిఐటియు నాయకులు

పొలాలను పరిశీలిస్తున్న సామినేని

ఊరచెరువు అభివృద్ధికి ఆటంకాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జిల్లాలో మేటి పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట ఊర చెరువును అభివృద్ధి చేస్తుండగా ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోగా అడుగడుగునా విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. చెరువు అభివృద్ధి పనులు వలన చెరువు ఆయకట్టు కింద సాగయ్యే సుమారు 300 ఎకరాల పంటలకు ఆటంకం కలుగుతుందని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న పంట పొలాలను ఆదివారం ఉదయభాను పరిశీలించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ చెరువు అభివృద్ధి పనుల వలన పంట పొలాలకు ఎటువంటి నష్టం జరగదని, పైగా గతంలో కంటే చెరువును లోతుతీయడం వల్ల నీరు ఇంకెక్కువ నిలువ చేయడం జరుగుతుందని, తద్వారా చెరువు ఆయకట్టు కింద సాగయ్యే పంట పొలాలకు పుష్కలంగా నీరు లభిస్తుందని అన్నారు. సుమారు 1000 ఎకరాలకు సరిపడా నీటి సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఊర చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఉదయాన్నే వాకింగ్ చేసే వారి సౌకర్యార్థం వారికి ఎటువంటి ఇబ్బందులు లేనివిధంగా సువిశాలంగా వాకింగ్ ట్రాక్ నిర్మించాలని సూచించారు. చెరువు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

సాంబశివరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆశయ సాధనలో చివరివరకు కృషిచేసిన అమరజీవి ఈ. సాంబశివరావని సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ఇటీవల మృతిచెందిన 48వ డివిజన్ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఈ. సాంబశివ రావు సంస్మరణ సభ చిట్టినగర్ ఈద్గా మహల్ వెనుక వారి నివాసం వద్ద ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మంగళగిరి డివిజన్ సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, బోయి సత్యబాబు మాట్లాడుతూ 76 ఏళ్ల సాంబశివ రావు చిన్నతనం నుండి యువజన సంఘం కార్యకలాపాల్లో పనిచేస్తూ సిపిఎం ఆవిర్భావం నుండి పేదల ఇళ్ళ పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పిళ్ళా రాంబాబు, సిఐటియు నగర కార్యదర్శి ఈ.వి. నారాయణ, ఐద్వా నగర అధ్యక్షురాలు కే. శేషుమణి, సిపిఎం నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, జి.వెంకటరావు, జి. బాలదుర్గారావు, ఏ. శ్రీనివాస్, సుదర్శన్ ఎస్కే మస్తాన్ పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న రాఘవులు

జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం 41వ డివి జన్ జనసేన పార్టీ అధ్యక్షులు కూరకుల సురేష్ అధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం ఆది వారం జరిగింది. ఈ కార్య క్రమం లో విజయ వాడ నగర సహాయక కార్యదర్శి తిరునగరి మురళీకృష్ణ, స్థానిక డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజన్‌లో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు సురేష్

సంక్షేమ పథకాల అమల్లో నూతన ఒరవడి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఒరవడి సృష్టించారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం 7వ సచివాలయం పరిధిలోని 15,18 వార్డుల్లో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజలకు సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను అందజేస్తూ ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఇంట ఆనందాలు వెల్లువెత్తుతున్నాయని, ప్రతి కుటుంబానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా లక్ష రూపాయలకు పైగా లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, మార్కెట్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, యార్డ్ డైరెక్టర్ గోలి రామేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

డ్రైనేజీ సమస్యను పరిష్కరించని 'స్పందన'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరపాలకసంస్థ వారి స్పందన కార్యక్రమం తూతు మంత్రంగా మారిందని, తాను పేర్కొన్న డ్రైనేజీ కాలువ సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు తనకు మెసేజ్‌లు పంపడం దారుణమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. గొల్లపాలెం గట్టు నుంచి వస్తున్న ఈ మురుగుకాలువ రెండు అడుగులు వెడల్పున ఉండాల్సి వుండగా పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఒకవోట ఈ కాలువ రావిచెట్టు వేర్లతో అడుగుంపావుకుపైగా మూసివేయ బడిందన్నారు. స్థానికంగా 48, 49, 51, 50 డివిజన్లలోని డ్రైనేజీ వాటర్ ఈ కాలువగుండా కష్టవేణి కాంప్లెక్స్ వైపునకు కొంత, నైజాం గేటు వైపునకు కొంత డ్రైనేజీ వాటర్ వెళుతుందన్నారు. అయితే కాలువలో చెట్టు వేర్లు ఉండడంవల్ల, అలాగే కాలువపై ఆక్రమణలు వుండటం వల్ల, ఈ మురుగుకాలువలో సుమారు మూడు అడుగుల ఎత్తున మట్టి పేరుకుపోయినందున మురుగునీరు ఇళ్లలో చేరుతున్నదన్నారు. ఈ విషయమై స్థానికప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి తాను నాలుగుసార్లు కార్పొరేషన్ వారి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రతిసారీ ఈ కాలువను పూడిక తీసి వెడల్పు చేయకుండానే సమస్యను పరిష్కరించేసినట్లు మెసేజ్‌లు పంపుతున్న సంబంధిత కార్పొరేషన్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విఎంసి కమిషనర్ పుండ్కర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆరో రోజుకు దీక్ష

ప్రజాశక్తి - భవానీపురం : మణిపూర్‌లో జరిగిన దురాగతాలకు నిరసనగా తమ ట్రస్ట్ కార్యాలయంలో ఈనెల 15 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ దీక్ష ఆదివారంతో ఆరవరోజుకు చేరింది. కాగా భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ సలాం తన సిబ్బందితో ఆదివారం ఊర్మిళానగర్‌లో గల గాంధీ ట్రస్ట్‌కు చేరుకుని గాంధీ నాగరాజన్‌ను ఆయన ఆరోగ్యం దృష్ట్యా దీక్ష విరమించాలని కోరారు. దీనిపై గాంధీ నాగరాజన్ స్పందిస్తూ తనకు గాంధీనగర్‌లోని ధర్నా చౌక్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై దీక్ష చేసేందుకు అనుమతి ఇస్తేనే తన దీక్ష విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై సిఐ స్పందిస్తూ మీరు ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేసేందుకు లిఖితపూర్వక విజ్ఞాపన పత్రాన్ని సంబంధిత అధికారులకు పెట్టుకోవాలని, దీక్ష విరమించాలని నాగరాజన్‌కు తెలిపారు. అనుమతి ఇచ్చాకే దీక్ష విరమిస్తానని నాగరాజన్ పట్టుబట్టి దీక్ష చేస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, నాయకులు చౌదరి ట్రస్టు కార్యాలయానికి చేరుకుని గాంధీ నాగరాజన్‌ను పరామర్శించి ఆయన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గాంధీదేశం ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఎన్.శివరంజని, ట్రస్ట్ ఏపీ అధ్యక్షురాలు బి.భారతి పాల్గొన్నారు.

నిరాహారదీక్ష విరమించాలని గాంధీ నాగరాజన్‌ను కోరుతున్న భవానీపురం సిఐ సలాం

ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన టెక్నికల్ బృందం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానంలో జరుగుచున్న రూ.70 కోట్ల ఆలయ అభివృద్ధి పనులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెక్నికల్ బందంకు చెందిన ఆర్. కొండలరావు మరియు బందం ఆదివారం ఆలయానికి విచ్చేసి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ ఇంజినీరింగ్ అధికారులు పనుల గురించి వీరికి వివరించారు. అనంతరం టెక్నికల్ బందం వారు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, టెక్నికల్ బందం వారు – రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (పిఆర్), దేవాదాయ శాఖ టెక్నికల్ అడ్వైజర్ ఆర్. కొండలరావు, ఐఐఎస్‌సి బెంగళూరు ప్రొఫెసర్ జె.ఎల్. శివ కుమార్ బాబు, ఐఐటి మద్రాస్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డా. జి. అప్పారావు, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి మరియు ఇంజినీరింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి ప్లాన్ మ్యాప్‌ను చూస్తున్న ఆలయ ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

రౌడీషీటర్లకు, సస్పెక్ట్‌లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక టాస్క్ ఫోర్సు కార్యాలయంలో నగరంలోని 202 మంది రౌడీషీటర్ లకు, 30 మంది లా అండ్ ఆర్డర్ సస్పెక్ట్ లకు కమీషనర్ ఆఫ్ టాస్క్ ఫోర్సు ఏ.డి.సి.పి. జి.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ జరిగింది. ఈ సందర్భంగా జి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనరాదన్నారు. ఎటువంటి కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, కేసులలో ఇన్వాల్వ్ అయిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కె.శ్రీధర్ కుమార్ , సి.హెచ్.నాగ శ్రీనివాస్ ,పి.మురళీ కృష్ణ , ఎస్.ఐ.లు , సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న రమణమూర్తి

'అధికారంతో ఉప ఎన్నికల్లో గెలిచారు'

ప్రజాశక్తి - నందిగామ : అధికారాన్ని పక్కనపెట్టి రండి, ప్రజలే మిమ్మల్ని తరిమి తరిమి కొడతారు అని మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గం, దాచవరం గ్రామంలో ఆదివారం నాడు సర్పంచ్ ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసిన తోట రవి నివాసంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మీడియా సమావేశంలో సౌమ్య మాట్లాడారు. నాలుగేళ్లుగా దాచవరం గ్రామం అంటే తెలియని ఇద్దరు ప్రజాప్రతినిధులు అర్ధ రాత్రులు, వేకువజామున వైసిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరి సంక్షేమాలు తీసేస్తామని ప్రలోభాలకు గురిచేసి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేయడం ఎవరికీ తెలియని విషయం కాదన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ఆ భ్రమలోనే ఉంటూ మీరు కలలు కంటున్నారని అన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి డ్రైవర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. మైలవరం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మంకెన గోపయ్య కొండపల్లిలోని ఐడిఏలో ఒక ప్రైవేట్ కంపెనీలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 14వ తేదీన విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా అవనిగడ్డ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు భద్రాచలం వెళుతూ బలంగా ఢీ కొట్టడంతో గోపి అక్కడే దుర్మరణం చెందాడు. మరణవార్త తెలుసుకున్న తోటి హెల్పర్లు, డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు రూ.55 వేలు మృతుని కుటుంబానికి అందజేశారు.

డ్రైన్లు నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులలో డ్రైన్లు, రోడ్ల నిర్మాణాలు విస్తృతంగా చేపడుతున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఆదివారం 7వ సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కొత్త బంగారుపేటలో స్థానికుల విజ్ఞప్తి మేరకు 2 లక్షల రూపాయలతో నూతన డ్రైనేజీ నిర్మాణం, లక్ష రూపాయలతో వీధి బోర్ పంపు నిర్మాణ పనులకు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషితో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. దానిలో భాగంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైను, బోర్ పంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలిపారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి -తిరువూరు : ప్రతి విద్యార్థి రాజ్యాంగం నిర్దేశించిన మేరకు శాస్త్రీయ దక్పథంను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని జెవివి చెకుముకి రాష్ట్ర కన్వీనర్ ఎం. హరికష్ణ తెలిపారు. స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ హేతువాది నరేంద్ర దభోల్కర్ వర్ధంతిని విద్యార్థులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సుని ప్రచారం చేసే వారు నిరంతరం దాడులకు గురౌతున్నా రని ఆవేదన వ్యక్తంచేశారు. జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.గంగాధర్ మాట్లాడు తూ దభోల్కర్ వర్ధంతిని దేశ వ్యాప్తంగా సైన్స్ ప్రచార సంస్థలు శాస్త్రీయ దక్పథ దినోత్సవంగా జరుపుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జెవివి ప్రతినిధులు ఎం. రాంప్రదీప్, కె.పాపారావు, డి.సుదర్శన్, పాఠశాల ప్రిన్సిపల్ కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సర్వత్రా ఉత్కంఠ

కృష్ణా జిల్లా ముఖ్యకేంద్రం మచిలీపట్నం నగరపాలక సంస్థకు మేయర్, కనీసం ఇంఛార్జి మేయర్ కూడా లేకపోవడంపై నాయకుడి ఆంతర్యం ఏమిటని నగర ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. నెల రోజులు పైగా మేయర్ సీటు ఖాళీగా ఉన్నా పట్టించుకునే వారే లేరన్న విమర్శలు ఉన్నాయి. మచిలీపట్నం నగరపాలక సంస్థకు తొలి మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ పని చేశారు. ఆమె జూలై 13 వ తేది రాజీనామా చేశారు. ఆ తర్వాత మేయర్ ఎవరన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

• మచిలీపట్నం మేయర్ పీఠం ఎవరికో..?

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఇన్చార్జి మేయరుగా ఎవరో ఒకర్ని నియమించాల్సి ఉంది. కాని మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిస్థితి వేరేలా ఉంది. డిప్యూటీ మేయర్ల ఎన్నిక కాకుండా మేయర్ రాజీనామా చేస్తే అప్పటికే ఉన్న డిప్యూటీ మేయర్లలో ఒకరికి ఇన్చార్జి మేయర్ ఇవ్వాల్సి వస్తుందనే భావనతో తొలుత డిప్యూటీ మేయర్లతో రాజీనామాలు చేయించి కొత్తగా ముందుగా నిర్ణయం తీసుకున్న మేరకు ఇరువురితో డిప్యూటీ మేయర్లుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మచిలీపట్నం నగరపాలక సంస్థ సమావేశపు హాలులో కౌన్సిల్ సమావేశం ముగియటంతోనే మేయరుగా మోకా వెంకటేశ్వరమ్మ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో డిప్యూటీల ప్రమాణ స్వీకారం అనంతరం ఆ ఇరువురు డిప్యూటీ మేయర్లలో ఒకరిని ఇన్చార్జి మేయరుగా నియమిస్తారని అందరూ భావించారు. అయితే రోజులు గడుస్తున్నా ఇప్పటికీ మేయర్, ఇన్చార్జి మేయర్ నియామకం కాలేదు. నెల దాటినా మేయర్, ఇన్చార్జి మేయర్ ఊసే లేకుండా పోయింది. రాజీనామా చేసిన మేయరుతో ఇప్పటికీ కార్యక్రమాలు, కొబ్బరికాయలు కొట్టించడాలు, ప్రారంభోత్సవాలు చేయించేస్తుండటం గమనార్హం. డిప్యూటీ మేయర్లుగా ఎన్నికైన ఇరువరిలో ఒకరు కాపు సామాజికవర్గంకు చెందిన వారు కాగా మరొకరు యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు. ఎవరో ఒకరికి ఇన్చార్జి మేయరుగా అవకాశం దక్కాల్సి ఉంది. కాని ఆయా సామాజిక వర్గాలకు చెందిన డిప్యూటీ మేయర్లకు అవకాశం లేకుండా చేయడంలో గల అంతర్యం అర్థం కావట్లేదని స్థానికులు అంటున్నారు. ఎంపిపై పంతం నెగ్గించుకునే క్రమంలో స్థానిక నాయకుడు మేయరును ప్రకటించట్లేదని ప్రచారం సాగుతోంది. కాగా ముందుగా అనుకున్న ప్రకారమైతే మేయరుగా చిటికిన వెంకటేశ్వరమ్మ నియమితులయ్యే అవకాశం ఉంది. మచిలీపట్నం నగరపాలక సంస్థ పాలకవర్గం కొలువు తీరి ఆగస్ట్ 17 వ తేదీకి రెండేళ్ళ పూర్తయి తొమ్మిది నెలలు అయింది. నగర మేయర్ పీఠం ఎవరిదన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. మచిలీపట్నం నగరపాలక సంస్థగా ఏర్పడి కొలువు తీరిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ల పదవీకాలం రెండేళ్ళకేనని, తర్వాత మూడేళ్ల మరో ముగ్గురు ఆ పదవులను అలంకరిస్తారని ఆనాడు మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) నిర్ణయించి వైకాపా కార్పోరేటర్లకు చెప్పారన్న విషయం విధితమే. కాగా తొలి రెండేళ్ల కాలంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లుగా కవిత, లంకా సూరిబాబు పేర్లను ప్రకటించారు. అలాగే తర్వాత మూడేళ్ళ కాలానికి మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లను ప్రకటించారు. రెండేళ్ల పదవీ కాలం మార్చ్ 17 తో ముగిసిన నేపథ్యంలో తమ నాయకుడు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు రాజీనామాలకు సిద్ధమని చెప్పిన విధంగానే జూలై 13 న మేయర్, డిప్యూటీ మేయర్లు రాజీనామాలు చేశారు. అయితే మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ మినహా డిప్యూటీ మేయర్లు అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లను ప్రకటించిన విధంగా ప్రమాణ స్వీకారాలు చేశారు. చిటికిన వెంకటేశ్వరమ్మ (మేయర్ అభ్యర్థిని) మాత్రం నాయకుడి గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూపులు చూస్తున్నారని అభిమానులు స్పష్టం చేస్తున్నారు. అయితే కొత్త మేయర్ నియామకంకు ముందు కనీసం ఇంఛార్జి మేయరును నియమించాలని ప్రజలు కోరుతున్నారు. కాగా మేయర్ ప్రమాణ స్వీకారం ఎవరు చేస్తారో, ఎప్పుడు చేస్తారో వేచి చూడాల్సి ఉంది.



చిటికిన వెంకటేశ్వరమ్మ

శీలం భారతి

మాడపాటి విజయలక్ష్మి

సాగర తీరాన పర్యాటకుల కోలాహలం

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్రంలోనే ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సాగర తీరానికి ఆదివారం పెద్ద సంఖ్యలో ప్రత్యేక వాహనాలలో పర్యాటకులు తరలివచ్చారు. సముద్ర స్నానాలను ఆచరించి సాగర అందాలను వీక్షించారు. పర్యాటకులు ఎవరు కూడా సముద్రంలోకి లోతుకు వెళ్లకుండా స్థానిక మెరైన్ పోలీసులతో పాటు సివిల్ పోలీసులు ముమ్మరంగా తీరం వెంట గస్తీ నిర్వహిస్తున్నారు. మెరైన్ ఎస్ఐ జిలాని, రైటర్ జానీ రహమాన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు కుటుంబ సభ్యులపై నోరు పారేసుకున్న కష్ణాజిల్లాలోని బూతుల నాయకుల్ని ఏం చేస్తామనేది గన్నవరం సభలో నారా లోకేష్ ప్రకటిస్తారని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర నేత కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ నెల 22న యువ గళం పాదయాత్రలో భాగంగా గన్నవరంలో జరగనున్న భారీ బహరంగ సభ ఏర్పాట్లును ఆదివారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ సత్య నారాయణా రాజు పరిశీలించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ నెల 22 న మధ్యాహ్నం 3.00 గంటలకు గన్నవరం లో భారీ బహిరంగ సభ ప్రారంభమౌతుందని చెప్పారు. కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ యువ గళం పాదయాత్రని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, రెండు లక్షల మంది వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ జిల్లా లో ఇద్దరు దుర్మార్గులు సైకిల్ గుర్తు పైన గెలిచి అన్న కుటుంబాన్ని ఎన్నో విధాలుగా అవమానించటమే కాకుండా నూటికి వచ్చినట్లు బూతులు తిట్టారని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇద్దరి భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతుందో ఈ వేదిక ద్వారా తెలియజేస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

1న 'వై నాట్ ఓపిఎస్'ను విజయవంతం చేయాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడ లో తలపెట్టిన వై నాట్ ఓపిఎస్ కార్యక్రమం విజయ వంతం చేయాలని సిపిఎస్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు సిఎం దాస్ పిలుపు నిచ్చారు. ఏ పిసిపిఎస్ఈ ఏ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో నాట్ ఓ పి ఎస్ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎస్ రాష్ట్ర నాయకులు సి ఎం దాస్ మాట్లాడుతూ వారం రోజులలో సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న జగన్ నాలుగున్నర ఏళ్లు అయిన ఇచ్చిన హామీ నెరవేర్చ లేదన్నారు, కాబట్టి వెంటనే సి పి ఎస్ ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్దరణ చేయక పోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఉద్యమ కార్యాచరణ అమలులో భాగంగా . సెప్టెంబర్ 1న విజయవాడ లో జరిగే వై నాట్ ఓ పి ఎస్ సభ ను జయ ంప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏపి సిపిఎస్ఈఏ రాష్ట్ర నాయకులు పేపేటి సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ మచిలీ పట్నం లో కోనేరు సెంటర్ నందు బహిరంగ సభలో సిపిఎస్‌ను వారంలో రద్దు చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు , దేశంలో మిగతా రాష్ట్రాలలో రద్దు అవుతున్న మన రాష్ట్రం లో ఎందుకు రద్దు కాదు అని ప్రశ్నించారు. ట్రెసరీ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పి శోభన్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఎంతో ప్రమాద కరమైనదని, కాబట్టి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయక పోతే మరింత ఉద్యమిస్తామన్నారు. సిపిఎస్ ఈ ఏ ,జిల్లా నాయకులు మల్లిఖార్జునరావు మాట్లాడుతూ పాత పెన్షన్ ఇవ్వడం తప్ప వేరొక ప్రత్యామ్నాయం మేము ఒప్పుకోమని తెలిపారు. జిల్లా నాయకులు కొక్కిలిగడ్డ నాంచారయ్య మాట్లాడిన ఈ కార్యక్రమం లో లంకేశ్వరరావు , అక్బర్ ఖాన్,వి.శివరామ కష్ణ,శివశంకర్, త్రినాథ్, శ్యామ్, మౌలాలి , రఫీక్, సత్య నారాయణ మూర్తి, బుద్ధా శ్రీనివాస్,రాజేష్, సురేష్, జయరాజు, నాగశ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వెనిగండ్ల రాము

కనకదుర్గమ్మను దర్శించుకున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని లాకు దిగువ కూరాడ గ్రామంలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి 76వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ వారు ఆలయం మర్యాదలతో ఆహ్వానించి సత్కరించారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రభ స్థానిక శ్రీ జయలక్ష్మి రైస్ మిల్ ప్రొప్రైటర్ వల్లభనేని బాబురావు బహుకరించిన కటౌట్, కనకదుర్గ అమ్మవారి వేషం, భూత పేతాల, శివ కాళీ డాన్స్, సింగిసింగుడు డాన్స్, కోయ డాన్స్, నవగ్రహాలు, మిక్కీ మౌస్, మరియు అనేక చిత్ర విచిత్ర వేషములతో గుడ్లవల్లేరు అంబేద్కర్ నగరం వారిచే వాయిద్యాలతో మందు గుండు సామాగ్రితో, పోలీసువారి బందోబస్తు అమ్మవారిని పురం వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

117 జీవోను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత జీవో నెంబర్117 నిర్ణయం వల్ల ఉపాధ్యాయులు పని ఒత్తిడికి గురికావడమే కాకుండా విద్యా వ్యవస్థకు పెను ప్రమాదంగా మారిందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.వి ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం ఉయ్యూరు లోని నాగాళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన మద్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీసుకునే చేర్యాల వల్ల ఇటు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు మరియు విద్యా వ్యవస్థపై పని సర్దుబాటు ప్రక్రియ ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు. బదిలీ కాబడిన ఉపాధ్యా యులకు మూడు నెలల నుండి జీతాలు జమ అవలేదని ఆయన ఆరోపించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కనకారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జే లెనిన్ బాబు 27 మండలాల నుంచి అధ్యక్ష కార్యదర్శులు జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకరరావు సహాధ్యక్షులు సాకేత్ హన్సన్ జొన్నలగడ్డ ఝాన్సీ కోశాధికారి ఎం వరప్రసాద్, , పివి రమణ, అదీప్, ఆడిట్ కమిటీ కన్వీనర్ లంక నరేంద్ర ఉయ్యూరు పమిడిముక్కల తోట్లవల్లూరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యక్రమాన్ని నిర్వహించి పర్యవేక్షించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-కోడూరు : సైబర్ నేరాల పట్ల ప్రజ లందరూ కూడా ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి నెంబర్ అడిగితే చెప్పవద్దని కోడూరు ఎస్సై వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం కోడూరు ప్రధాన సెంటర్లో ఆటో డ్రైవర్లకు, ప్రజలకు పలు విషయాలను ఎస్ఐ వివరించారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే తక్షణమే సమాచారం అందించాలని, దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆటోలు నడిపేవారు తమ ఆటోలను నెమ్మదిగా నడపాలని, పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించరాదని ఆయన తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ప్రశాంత్ కుమార్, కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవలేదు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవలేదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. మట్టిలోని మాణిక్యాలు లాంటి వారిని గుర్తుపట్టి వారిని సానబెట్టి, ప్రోత్సహించి తగిన అవకాశాలు కల్పిస్తే భారతదేశ భవిష్యత్తుకు ఇలాంటి వారే వెలుగు దివ్వెలవుతారని చెప్పారు. ఆదివారం ఆత్కూర్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు, నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు సహజ సిద్ధంగానే నాయకత్వ లక్షణాలు ఉంటాయని చెప్పారు. సమస్యల పరిష్కార నైపుణ్యం సహజంగానే ఉంటుందని చెప్పారు. ఈ లక్షణాలకు తోడు ఆధునిక విద్యను వారికి అందించగలిగితే దేశానికి అద్భుతమైన మానవ వనరులు లభ్యమవుతాయని చెప్పారు. డేటా, కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక రంగాలలో పై చేయి సాధించే దేశాలే అగ్రస్థానంలో నిలుస్తాయని చెప్పారు. ఈ రంగాలలో అద్భుతమైన మానవ వనరులను మనం తయారు చేసుకోవాలని స్పష్టం చేశారు. మొబైల్ డేటా రంగంలో 5జీని దాటి 6జి దిశగా మన దేశం కార్యాచరణను సిద్ధం చేస్తోందని గుర్తు చేశారు. వివిధ రంగాల్లో సమూల సాంకేతిక మార్పులను తీసుకొచ్చే గ్రాఫిన్ పరిశోధనల విషయంలోనూ భారత్ దూసుకెళ్తోందని గుర్తు చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి అధునాతన పరిశోధనల గురించి పాఠశాలల స్థాయిలోనే ఉపాధ్యాయులు అవగాహన కల్పించి వారికి మార్గదర్శనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 2023 పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఉంగుటూరు, గన్నవరం, బాపులపాడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, రూ.5 వేలు చొప్పున నగదు పురస్కారం అందజేశారు. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారం అందించిన స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

నెలకొందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అనేక ప్రాంతాల్లో ఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలు, సైకిల్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు చెపాపరు. ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవుల వెంకట్రావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు ఐక్యంగా ఉండి తమ హక్కుల్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు టి.ప్రవీణ్, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి కే.రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కె.జాహిదా, విజయవాడ నగర కార్యదర్శి మన్మధ, నగర అధ్యక్షుడు కుమారస్వామి, భార్గవ్, రాజ్ కుమార్, నాయకులు ఎం.పునీత్ వర్మ, కె.పథ్వి, ఆనంద్,సంతోష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

చేపల వినియోగం పెంపునకు చర్యలు

ఎనిమిది కేజీల నుంచి 25 కేజీల వరకు పెంచాలన్న ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా ప్రోత్సహిస్తున్నారు. దీనిలో భాగంగానే ఔత్సాహిక వ్యాపారులకు సబ్సిడీల రూపంలో రుణ సదుపాయం కల్పించడం, మార్కెట్ వనరులను చూపించడం, వాహన సదుపాయం, షాపుల ఏర్పాటు తదితర రూపాల్లో ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుంది. దీనిని పెద్ద ఎత్తున రాష్ట్రంలో చేపట్టిన ప్రభుత్వం, ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఫిష్ ఆధ్రా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుంది. చేప వినియోగం పెరిగినట్లయితే ఆరోగ్యకరమైన మనుషులు తయారయ్యి, మంచి సమాజంగా రూపుదిద్దుకోవాలని ప్రభుత్వం లక్ష్యం.

ప్రశ్న: ప్రభుత్వ నినాదం ఏమిటి?

జవాబు : ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర, చేపలు తినండి... ఆరోగ్యంగా ఉండండి అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తుంది.

ప్రశ్న: సరికొత్త రుచులతో చేపల ఆహారాన్ని ఏ విధంగా పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది?

జవాబు :: సి ఫుడ్ ఫెస్టివల్‌ను గత నెల 28, 29, 30 తేదీల్లో మత్స్యశాఖ, భూమి ఆర్గానిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఏ కన్వెన్షన్ హాలులో నిర్వహించింది. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించి, చేపలతో వివిధ రకాల వంటకాలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆ ఫెస్టివల్‌లో జిల్లా కలెక్టర్ కోరడం జరిగింది.

ప్రశ్న: చేపల ఆహార వినియోగం ఎలా పెంచాలనుకుంటున్నారు?

జవాబు : ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచి ప్రజలకు అధిక పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని వాటిని లైవ్ ఫిష్‌లుగాను, తాజా చేపల ఉత్పత్తులను , రుచికరంగా తయారు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా చేపల ఆహార వినియోగం పెరుగుతుంది.

ప్రశ్న: ఔత్సాహిక వ్యాపారులకు ప్రభుత్వ పరంగా రుణ సదుపాయం ఎలా ఉంటుంది?

జవాబు : ఫిష్ మార్కెట్ కోసం ఒక్కో షాపు రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసుకుంటే దానిలో లబ్దిదారుడి వాటా సొమ్ము రూ. 15 శాతం, అలాగే ఎస్‌సి, ఎస్‌టిలకయితే 60 శాతం, ఇతరులకయితే 40 శాతం చొప్పున ప్రభుత్వ పరంగా సబ్సిడీ ఇస్తూ... మిగిలిన సొమ్మునుబ్యాంక్ ద్వారా లోను సదుపాయం కల్పిస్తుంది.

ప్రశ్న: మార్కెట్ కోసం ప్రస్తుతం జిల్లాలో ఎన్ని షాపులను ప్లాన్ చేశారు?

జవాబు : ప్రస్తుతం 15 షాపులు ప్లాన్‌లో ఉన్నాయి. వీటిల్లో గొల్లపూడి, రాఘవయ్య పార్కులో ఫిష్ మార్కెట్ వ్యాపారం కోసం ఏర్పాటు చేసిన షాపులు ఇప్పటికే రన్నింగ్‌లో ఉండగా, మరో రెండు షాపులు ఈ వారంలో రన్నింగ్‌లోకి వస్తాయి. ఇంకొక మూడు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి కాకుండా రూ. లక్ష నుంచి మూడు లక్షల వరకు విక్రయాల సామార్థ్యం కల్గిన చిన్న షాపులు జిల్లా వ్యాప్తంగా 231 ఏర్పాటు చేయడం జరుగుతుంది. 90 షాపుల్లో ఇప్పటికే 60 షాపులకు ప్రభుత్వం సైట్ మంజూరు చేసింది. ఫెర్రీలో చిరు వ్యాపారులకు 45 షాపులు, పున్నమి ఘాట్‌లో 12, తిరువూరులో 30 షాపులు, జగ్గయ్యపేట 17 చొప్పున ఇవ్వడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.10 లక్షల అంచనా విలువ కల్గిన పెద్ద షాపులు 30 ఏర్పాటు చేయాలని టార్గెట్ కాగా, రూ.20 లక్షల అంచనా వ్యయం కల్గినవి మరో 14 షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది.

ప్రశ్న: జిల్లాలో ఫిష్ సొసైటీలు ఎన్ని ?

జవాబు : జిల్లాలో 86 సొసైటీలున్నాయి. వీటిల్లోని సభ్యులు 3,816 కాగా, లైసెన్స్ కల్గి చేపలు పట్టుకునే వారు మరో నాలుగు వేల మంది ఉంటారు. చేపల చెరువులు 137 వరకు జిల్లాలో ఉన్నాయి.

ప్రశ్న: కృష్ణా కెనాల్‌లో మత్స్య సంపద ఎంత ఉంటుంది?

జవాబు : కృష్ణా కెనాల్‌లో ఏడాదికి చేపలు 100 టన్నుల వరకు, రొయ్య 10 టన్నులు, వ్యాపారం టర్నోవర్ ఏడాదికి రూ. మూడు కోట్ల వరకు ఉంటుంది. ప్రత్యక్షంగా పది వేల మంది , పరోక్షంగా మరో 30 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు.

కృష్ణాలోకి లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-విజయవాడ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎన్‌టిఆర్ జిల్లాలో ముగిసింది. ఆదివారం రాత్రి కృష్ణాజిల్లా పెనమలూరులో నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ప్రధానంగా విజయవాడ నగరంలోని పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాలను కలుపుతూ లోకేష్ పాదయాత్ర జరిగింది. ఈ యాత్రతో ఆ పార్టీ శ్రేణులు, నేతల్లో జోష్ పెరిగింది. నిన్నా..మొన్నటి వరకు ఆయా నియోజకవర్గాల్లో, ముఖ్యంగా విజయవాడ నగరంలో గ్రూపులు, ముఠాలతో కొట్టుమిట్టాడుతూ ఒక రకమైన నిస్తేజ వాతావరణంలో ఉన్న నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర ఆ పార్టీ శ్రేణుల్లో కొంత ఊపునిచ్చింది. ముందస్తుగా రూపొందించుకున్న రూట్‌మ్యాప్ కనుగుణంగా, నిర్దేశించిన సమయానికి అనుగుణంగా త్వరత్వరగా పాదయాత్రను ముగించారు. ప్రస్తుతం కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు, స్థానిక విజయవాడ నగరపాలక సంస్థ పాలకవర్గం అనుసరిస్తున్న విధానాల వల్ల విజయవాడ నగర ప్రజలు అనేక సమస్యలతో, భారాలతో కొట్టుమిట్టాడుతున్న విషయం అందరికీ తెలిసిందే. వివిధ రకాల పన్నుల మోత దగ్గర నుంచి విద్యుత్ చార్జీలు, పెరిగిన ధరలు, తగ్గిన వేతనాలు, కోల్పోతున్న పని దినాలు, కుటుంబాలు గడవని దైనీయ పరిస్తితుల్లో కుటుంబాలు కూడా గడవక నగరలోని వేలాది కుటుంబాల నిరుపేదలు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో...సాగిన లోకేష్ పాదయాత్రలో ఈ సమస్యలు ఇబ్బందుల్లో ఉన్న ప్రజల వద్ద నుంచి ఎంత వరకు నేతల దృష్టికి వచ్చాయి, అలాగే ప్రత్యేకించి, పాదయాత్ర చేస్తున్న లోకేష్ దగ్గర నుంచి నియోజకవర్గ స్థాయి ఇన్‌చార్జీలు, ఆపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు సైతం ఎంత వరకు అధ్యయనం చేయడం, పరిశీలించడం, ఆపదలో ఉన్న వారికి భరోసా నివ్వడం వంటి అంశాలపై లోకేష్ ఏమేరకు స్పందిస్తారా అని నేతలు చర్చించుకున్నారు. తూర్పు నియోజకవర్గంలోని ఎ-కన్వెన్షన్ హాలు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఆటోనగర్ టెక్నీషియన్ అసోసియేషన్స్, వివిధ రంగాలకు చెందిన వారితో ఆదివారం మధ్యాహ్నం లోకేష్ ముఖాముకి ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి కష్ట-నష్టాలు, బాధలు, ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం, టిడిపి ప్రభుత్వం వస్తే చేయబోయే చర్యలపై ఆయన వివరించడం ఆటోనగర్‌లోని ఆయా రంగాల పరిశ్రమల వారికి కొంత వరకు ఊరటనిచ్చిన అంశంగా చెప్పవచ్చు. మూడు నియోజకవర్గాల పరిధిలోని ప్రకాశం బ్యారేజి వద్ద నుంచి పశ్చిమ, సెంట్రల్, తూర్పులోని ఆటోనగర్-సన్నత్‌నగర్ వరకు సాగిన మార్గంలో యువత, టిడిపి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పాదయాత్ర హుషారుగా సాగింది.

యువగళంతో జోష్

యువకులు రోడ్లపైకి వచ్చిన స్వాగతం పలికారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని లోకేష్ అప్యాయంగా పలుకరిస్తూ అవసరమైన చోట సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగారు. అలాగే పలువురి వద్ద నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఎ కన్వెన్షన్ సెంటర్ వద్ద నుండి ప్రారంభమైన యాత్ర డివి మానర్ రోడ్డు మీదుగా మొగల్‌రాజపురం మదర్ థెరిస్సా సర్కిల్ నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు మీదుగా నిర్మలా కాన్వెంట్ పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి పటమట మెయిన్ సెంటర్, హైస్కూల్ రోడ్డు మీదుగా ఆటోనగర్ నుండి సనత్ నగర్ వద్ద పెనమలూరు వరకు జరిగింది. స్థానికుల వద్ద వినతిపత్రాలను స్వీకరిస్తున్న లోకేష్ మరికొద్ది రోజుల్లో చంద్రన్న ప్రభుత్వం రానుందని, ప్రతిఒక్కరి కష్టాలు తీరతాయని చెప్పారు. ఈ పాదయాత్రలో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,కార్పొరేటర్ జాస్తి సాంబశివారవు, చెన్నుపాటి కాంత్రిశ్రీ, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, నాయకలు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధికి కృషి

పాదయాత్రలో భాగంగా డివి మానర్ వద్ద పలువురు ముస్లిం సంఘ నేతలు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ లోకేష్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్‌కు ముస్లింల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారి సమస్యలను పరిష్కరించడంలో లేదన్నారు. టిడిపి పాలనలో ప్రవేశపెట్టిన ముస్లిం సంక్షేమ పథకాలను వైసీపీ రద్దు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లింల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగంపై నిరసన తెలుపుతున్న యువత

నిరుద్యోగంపై యువత వినూత్న నిరసన

లోకేష్ పాదయాత్రలో భాగంగా నిరుద్యోగ యువత వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేసింది. జాబ్ ఎక్కడ జగన్ అంటే మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలియచేశారు. సంవత్సరాలు వస్తూ పోతూ ఉన్నాయని కానీ జాబ్ కేలండర్ మాత్రం రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ రావాలంటే బాబు రావాలంటూ యువగళానికి మద్దతు తెలిపారు. అనంతరం పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో న్యాయవాదులు తమ సమస్యలపై వినతిపత్రం అందచేశారు. పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద మహిళలతో నారా లోకేష్ కొద్దిసేపు మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

KONDAPALLI MUNICIPALITY
KONDAPALLI
Tender Notice No. /2023-E1 Dt.20-08-2023
e-Procurement Tender Notice

1.	No. of Works	1 No.
2.	Total Value of Works	Rs.8,00,000-00
3.	Bid Document Download Starting Date	21-08-2023 at 11:00 A.M
4.	Bid Document Download End Date	28-08-2023 at 03:00 P.M
5.	Last Date & Time for receipt of bids	28-08-2023 at 03:30 P.M
6.	Bid Opening Date	28-08-2023 at 03:30 P.M

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY, KONDAPALLI.

నా ప్రయాణం ఇక టిడిపితోనే

- చంద్రబాబును కలిసిన యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం: టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసిపి గన్నవరం నియోజకవర్గ మాజీ నేత యార్లగడ్డ వెంకట్రావు కలిశారు. గన్నవరం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను, తన విషయంలో వైసీపీ నేతలు అనుసరించిన ధోరణిని ఆయన చంద్రబాబుకు వివరించారు. తనకు అవకాశం కల్పిస్తే ఇక నుంచి టిడిపిలో పని చేస్తానని చెప్పారు. అనంతరం విలేకరులతో యార్లగడ్డ మాట్లాడుతూ.. టిడిపిలో గెలిచి వైసిపి లోకి వచ్చిన సదరు వ్యక్తులతో మూడున్నర సంవత్సరాలు ఇబ్బందులు పడినట్లు చెప్పారు. వైయస్ జగన్ న్యాయం చేయకపోగా కొంత మంది తనను పక్కకు నెట్టేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తాను వైసీపీ నుండి బయటకు వచ్చేసానన్నారు. ఇకపై తెలుగుదేశం పార్టీలో పని చేయాలని చంద్రబాబు చెప్పారని, దానికి అనుగుణంగా తాను పనిచేస్తానని వివరించారు. గన్నవరం టిక్కెట్ ఇస్తున్నట్లుగా బాబు చెప్పారా? అని విలేకరులు అడగ్గా ముందు పార్టీలో చేరి పని చేస్తుంటే, టిక్కెట్ వ్యవహారం తర్వాత ఉంటుందని యార్లగడ్డ తెలిపారు. ఒక విజన్ కలిగిన నేత చంద్రబాబు అని, ఆయన అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ఎంతో అభివద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. టీడీపీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఎప్పుడూ చేపడతారని అడగ్గా.. మీరే చూస్తారుగా అని నవ్వారు.

శ్రీనివాస చక్రవర్తిని సత్కరిస్తున్న చైర్మన్ తోలేటి శ్రీకాంత్ తదితరులు

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయవాడ వన్‌టౌన్‌లోని బ్రహ్మశ్రీ టేకి నరసింహాచార్యులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ భవనంలో ఆదివారం విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున విశ్వబ్రాహ్మణులకు అరు పంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గిద్దలూరు నుండి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కోటిలింగా చారి పలు సమస్యలపై చైర్మన్‌కి వినతి పత్రం అందజేశారు.

ముత్యాలమ్మకు అభిషేకం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామంలో మూడు రోజులు జలబిందెలతో అమ్మవారికి అభిషేకం చేసి ఆదివారం రోజు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారికి డప్పు వాయిద్యాలతో ఘనంగా గ్రామ బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, గ్రామ సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, ఉపసర్పంచ్ గుంటక మాధవరెడ్డి, ఎంపిటిసి శీలం రమణారెడ్డి, పెద్దకాపులు కోలా శ్రీను, శీలం సంజీవరెడ్డి గ్రామంలోని పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

రౌడీషీటర్లపై నిరంతర నిఘా : ఎసిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతరం నిఘా పెంచుతామని వెస్ట్ జోన్ ఎ.సి.పి. డా. కె. హనుమంతరావు తెలిపారు. వన్‌టౌన్, టూటౌన్, భవానీపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వెస్ట్ జోన్ ఎ.సి.పి. హనుమంతరావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ॰ రౌడీషీటర్లపై ఎప్పుడూ ఉంటుందని, ప్రతి రోజూ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, అధికారుల స్థాయి వరకూ వీరి కదలికలపై ఆరా తీస్తామన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటుచేసి సమాచారం సేకరించటం జరిగిందన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురిచేయటం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు

తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పనులు చేసుకుంటూ జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ ఆర్. సురేష్ రెడ్డి, టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, భవానీపురం సి.ఐ. సలాం, ఎస్ఐలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం : టిడిపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మరో ఆరు నెలల్లో వైసిపి అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసన మండలి సభ్యులు బుద్దా వెంకన్న, పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. నగరంలోని లోకేష్ పాదయాత్ర సందర్భంగా విడిది కేంద్రం వద్ద వారు ఆదివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌కు, సజ్జల రామకృష్ణారెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. వెల్లంపల్లి, మల్లాది విష్ణు, అవినాష్‌లను పిలిపించి సజ్జల స్క్రిప్టు చదివించారన్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ చిలకపలుకులు పలుకుతున్నారని, వెల్లంపల్లి శ్రీనివాస్ సమర్థత ఉన్నవారు అయితే మంత్రి పదవి ఎందుకు పోతుందని అన్నారు. యువగళం పాదయాత్రకు భంగం కలిగించాలని ప్రయత్నించారని, నగరంలో పాదయాత్ర సక్సెస్ కావడంతో వారికి నోట మాట రావడం లేదన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి - వత్సవాయి : మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ చైర్మన్ బొగ్గవరపు వెంకట రాజారావు ఆధ్వర్యంలో ఖమ్మం సిటీ నర్సింగ్ హోమ్ డాక్టర్లు ఆనంద్, లలిత ఉచిత మెడికల్ క్యాంప్‌ను స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో వచ్చిన పేషెంట్లకు షుగర్ పరీక్ష, రక్త పరీక్ష, ఇసిజి నిర్వహించి ఉచితంగా మందుల అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం హనుమంత రావు, బొగ్గవరపు చక్రవర్తి, ఎర్ర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బోనాలు సమర్పణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ వద్ద గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారికి ఆదివారం విఎస్‌పి టౌన్‌షిప్ కాలనీవాసులు సమీప గ్రామాల నుంచి తరలివచ్చిన పలువురు గ్రామస్తులు వైభవంగా సంప్రదాయ బద్ధంగా బోనాలను సమర్పించుకున్నారు. బోనాల ఉత్సవం సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామత అభిషేకాలు అనంతరం ప్రత్యేక అలంకారాలను ఆలయ అర్చకులు టి.ఎల్ ఎన్ ఆచార్యులు మరియు కష్ణ భరద్వాజ్ లు నిర్వహించారు. జేఎల్‌ఎం ఇన్చార్జ్ బియువిఎన్ రాజు ఆధ్వర్యంలో ఉద్యోగ ప్రముఖులు జే వి ఎస్ డి ప్రసాద్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ప్రముఖులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలు అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ పి జేఎల్‌ఎం ఉద్యోగ ప్రముఖులు, కాలనీవాసులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని సేవించుకున్నారు.

అడవిని తలపిస్తోన్న గిడ్డంగుల భవనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో అశోక్ నగర్ సంక్షేమ హాస్టల్ సమీపంలో ఉన్న గృహ నిర్మాణ గిడ్డంగుల సంస్థ గోడౌన్ శిథిలావస్థకు చేరడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఈ గృహ నిర్మాణ గిడ్డంగుల సంస్థ గోడౌన్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవిని తలపిస్తుంది. ఈ భవనం పూర్తిగా శిథిలమయి పడిపోయే దశలో ఉండడంతో గృహ నిర్మాణ శాఖ అధికారులు సిమెంటు గోడౌన్ మార్చుకొని వాడుతున్నారు. అయితే కొంతకాలంగా ఈ గోడౌన్ పూర్తిగా నిరుపయోగంగా మారింది. గతంలో ఈ భవనం ఎస్టి బాలుర సంక్షేమ హాస్టల్ గా ఉండేది. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ ను కుదించడంతో నందిగామలో బాలుర ఎస్టి హాస్టల్ రద్దయింది. ఈ భవనం శిథిలం అవడంతో ప్రభుత్వం వారు గృహ నిర్మాణ శాఖ గిడ్డంగుల కార్యాలయంగా మార్చారు. హౌసింగ్ శాఖ కూడా పూర్తిగా ఉపయోగించకపోవడంతో పూర్తిగా నిరుపయో గంగా మారింది. ఈ భవనం చుట్టూ లోపల, బయట పూర్తిగా పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోయాయి. శిథిలమైనా ఈ భవనం పక్కనే ఎస్సీ బాలుర, బిసి హాస్టల్స్ ఉన్నాయి. నిరూపయోగంగా ఉన్న భవనం నుండి పాములు, జెర్రిపోతులు వస్తుండడంతో హస్టల్స్ విద్యా ర్థులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని భయాందోళనలతో ఉంటున్నారు. పూర్తిగా శిథిలమై నిరుపయోగం ఉన్న ఈ భవనం పూర్తిగా కూల్చివేయాలని పలువురు కోరుతున్నారు.

పిచ్చి మొక్కలు, చెట్లు ముగిసిన దృశ్యం

నిరోపియోగంగా మారిన గిడ్డంగుల కార్యాలయం

ఫుట్‌బాల్ ఆడుతున్న బాలికలు

ఫుట్‌బాల్ జిల్లా స్థాయి బాలబాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లా స్థాయి అండర్-15 బాలబాలికల జట్ల ఎంపిక కార్యక్రమం ఆదివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. కృష్ణా జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోటీలో కృష్ణాజిల్లా నలుమూలల నుండి 200 మంది బాలబాలికలు హాజరైయ్యారు. వచ్చే నెల మొదటి వారం లో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా ప్రాపబుల్స్ జట్టు శిక్షణా కార్యక్రమం అనంతరం తుది జట్టు ప్రకటించడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష కార్యదర్సులు అనిల్ కుమార్, సురేష్ తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమం లో జిల్లా ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గా ప్రసాద్, సెలక్షన్ కమిటీ సభ్యులు మణి,జనంజన రాజు, వీరాస్వామి, మస్తాన్, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు పి.డిలు భవాని గౌసాని వెంకటరావు, విజయ్ గణేష్ పద్వి, నూకరాజు తదితరులు. పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పమిడిముక్కల : నారా లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన వస్తోందని, 2024లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని పమిడిముక్కల మాజీ వైస్ ఎంపీపీ లింగంలేని రామారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందన్నారు. టిడిపి అధికారంలో ఉండగా చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలు, పథకాలు చేపట్టారన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వస్త్ర వ్యాపారంలో ప్రత్యేకతను చాటుకున్న కళ్యాణి షోరూమ్ నిర్వాహకులు , ఆర్య వైశ్య ప్రముఖులు గుండా వెంకటేశ్వరరావు కన్నుమూశారు. విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వెంకటేశ్వరరావు బౌతికకాయాన్ని పెదకళ్ళేపల్లి రోడ్‌లోని నివాసగహం వద్ద ఉంచారు. దివంగత వెంకటేశ్వర రావు కు బార్య ,కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు మతి పట్ల పలువురు తమ ప్రగాఢ సంతానాన్ని వ్యక్తం చేశారు

డిఇ కార్యాలయం ముట్టడి వాయిదా

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేటలో ఇరిగేషన్ డిఇ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు మునేరు ఆయకట్టు రైతులు ఐక్యకార్యాచరణ కమిటీ కన్వీనర్ మండేపూడి చంద్రశేఖర్ చిరుమామిళ్ల హనుమంతరావు, తమ్మినేని రాంబాబు, ప్రతాపరెడ్డి, బి.నరసింహారావు, ఒక ప్రకటనలో తెలిపారు. వత్సవాయి మండలంలో పోలంపల్లి రాజీవ్ మునేరు వద్ద ఉన్న మునేరు చెక్ డ్యాముకు ఇటీవల తెలంగాణలో కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఎక్కువగా రావడంతో చెక్ డ్యామ్‌కు గండ్లు పడి కాలువకు రావలసిన నీరు కాలువకు రాకుండా మునేటిలోకి వృథాగా పోవడంతో ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం, నాయకులు గండ్లు పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. పోలంపల్లి చెక్‌డ్యామ్‌కు గండ్లు పడటంతో పొలాలకు నీరు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఎకు వినతిపత్రం కూడా అందజేశారు. ఈ విషయమై తలపెట్టిన ఇరిగేషన్ కార్యాలయం ముట్టడిని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

పూనం మాలకొండయ్యకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఓ భ్రమరాంబ

దుర్గమ్మను దర్శించుకున్న పూనం మాలకొండయ్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.పూనమ్ మాలకొండయ్య, రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదివారం విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

బిస్లరీ వాటర్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బిస్లరీ తన భాగస్వామ్యాన్ని భోళా శంకర్‌తో చేసుకుని వినూత్న ప్యాకింగ్‌తో ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ తుషార్ తెలిపారు. ఈ సందర్భంగా బిస్లరీ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ కార్యాలయంలో నూతన ఉత్పత్తులను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భాగస్వామ్యంలో భాగంగా 500 మిల్లీ లీటర్, ఒక లీటరు, రెండు లీటర్‌ల బిస్లరీ పరిమిత ఎడిషన్ బాటిళ్లపై చిరంజీవి చిత్రాలను ఉంచి అందుబాటులోకి తీసుకువచ్చినట్ల తెలిపారు. వీటి పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపి ఎక్కువ ఉత్పత్తులను కొనుగోలు చేశారన్నారు. రానున్న కాలంలో ప్రచార కార్యక్రమాల్లో కూడా తమ సంస్థ ముందుంటుందని తెలిపారు.

ఎన్‌ఎస్ఇ ఆస్పత్రిలో సిటీ స్కాన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ ఆఫ్ ఇండియా ఎన్‌ఎస్‌ఈ ఫౌండేషన్ హాస్పటల్‌లో సిటీ స్కాన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ఫౌండేషణ్ సీఈవో ఆశిష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రి సౌకర్యాలను పెంచడంతో పాటు, ఫౌండేషన్ పలు వైద్య సేవలను అందించేందుకు రానున్న కాలంలో ముందుకు రానుందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఇందుకోసం సేవలనుమరింత స్థాయిలో విస్తరించనున్నట్లు తెలియచేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : నేడు పాయకపురం సబ్‌స్టేషన్ ఏరియాలో11 కె.వి కండ్రిక ఫీడర్ లైనుల మరమ్మతుల భాగంగా ఓల్డ్ పాయకాపురం, బర్మా కాలనీ, నూజివీడు రోడ్డు, కండ్రిక, గల ప్రాంతాల్లో ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 8.00 గంటల నుండి10.00 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వెయ్యబడుతుందని కావున వినియోగదారులందరూ గమనించి సహకరించ వలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆలోచింప చేసిన మొబైల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యువతలో అంతర్లీనంగా దాగి ఉన్న ఫొటోగ్రఫీ టాలెంట్‌ని వెలికి తీయాలనీ, వారు మొబైల్స్‌తో వండర్స్ క్రియేట్ చేయొచ్చని నిరూపించాలనే ముఖ్య ఉద్దేశంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, అధ్వర్యంలో నిర్వహించిన ఎటోగ్రఫీ పోటీలు అలరించాయి. ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, జాషువా సాంస్కృతిక వేదిక , కామ్రేడ్ జి.ఆర్.కే అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో మొబైల్ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్‌లి మరియు లిఫోటో ఆర్ట్ కాంటెస్ట్‌లి పోటీలు జరిగాయి. ఈ మొబైల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌లో 20 మంది యువ ఫొటోగ్రాఫర్స్ తీసిన 80 చిత్రాలను ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ ను ఆదివారం ఉదయం సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్.ఎమ్.లక్ష్మీ ప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల మధ్య 6 నుండి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు వినూత్నంగా ఫొటో ఆర్ట్ కాంటెస్ట్ నిర్వహించారు. ఈ కాంటెస్ట్ లో సుమారు 250 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఇండ్ల స్వప్న, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, బ్రిటిష్ కౌన్సిల్ అవార్డు గ్రహీత పాలడుగు

ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌కు హాజరైన ఫొటోగ్రాఫర్లు, విద్యార్థులు

అనసూయ, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధి పిన్నమనేని మురళీ కష్ణ, కామ్రేడ్ జి.ఆర్.కే, పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, సోమూరి కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రేష్మా సోమూరి చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కోకన్వీనర్ గిరిధర్ అరసవల్లి, ఈవెంట్ మేనేజర్ స్ఫూర్తి శ్రీనివాస్, కోఆర్డినేటర్లు ఎస్.పి. మల్లిక్, కళాసాగర్ యెల్లపు, టీం మెంబెర్స్ స్వాతి పూర్ణిమ, సుధారాణి, శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ఫొటో ఎగ్జిబిషన్ చూస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ కానాల సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 6వ బెటాలియన్ కామాండెంట్ కెవి ఎస్వి సుబ్బా రెడ్డి, (ఐపిఎస్) కో ఆపరేషన్ అండ్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేరా సభ్యులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ట్ ఫొటోగ్రఫీ అంటే మాటలకందని భావాలని తెలియచెప్పడమే. ఆర్ట్ ఫొటోగ్రఫీ అంత ఈజీ కాదని మెలుకువలను అకాడమీ ద్వారా ఫొటోగ్రాఫర్లకు ట్రైనింగ్ ఇస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. 6వ బెటాలియన్ కామాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఫొటోగ్రఫీ పాత్ర ఏమిటో చెప్పారు. క్రైమ్ సీన్‌లలో ఫొటోగ్రఫీ ఒక సాక్ష్యంగా ఉంటుందన్నారు. ఫొటోస్ ద్వారా ఎన్నో కేసులకు పరిష్కారం లభించిందన్నారు. ముఖ్య అతిథి బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వాస్తవికతను బహిరంగ పరిచే శక్తి ఒక్క కెమెరాకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ మాజీ అధ్యక్షులు బాబులు, పత్వా అధ్యక్షులు సంక శ్రీనివాస్, అకాడమీ వైస్ ప్రెసిడెంట్ సురేష్, జాయింట్ సెక్రటరీ వీరభద్ర రావు, సీనియర్ ఫొటో జర్నలిస్ట్ ఆనంద్, ఫొటో కాంపిటీషన్‌కు జడ్జిగా వ్యవహరించిన పిచ్చియ్య పాల్గొన్నారు. ఎపి ఫొటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో ఎగ్జిబిషన్ ను అతిథులు తిలకించారు.. ఫొటోలైఫ్ మ్యాగజైన్ ద్వారా జరిగిన ఫొటో కాంపిటిషన్, భగవాన్ దాస్,రాజన్ బాబు మెమోరియల్ కాంపిటీషన్‌లో గెలుపొందిన ఫొటోగ్రాఫర్లకు బహుమతులు, సర్టిఫికెట్లను అందించారు.

సమతుల్య ఆహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించేందుకు వైద్యుల సలహా మేరకు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు, ప్రతి రోజు కొద్దిసేపు వ్యాయామం చేయాలని డాక్టర్ వి.రవీంద్ర తెలిపారు. ఆదివారం స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో షుగర్, బి.పి రోగులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1,500 మంది రోగులు ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. వైద్యులు రాజేశ్వరి, లక్ష్మణరావు, తేజ రోగులకు ముందులు పంపిణీ చేశారు. 80 మంది జెవివి వాలంటీర్లు రోగులకు సేవలందించారు.

భరతమాత ముద్దుబిడ్డ టంగుటూరి: ఉండవల్లి

ప్రజాశక్తి-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఎంతో ఆదర్శనీయమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలను పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మల్లాది వెంకట సుబ్బారావు సుందరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "ఆంధ్రకేసరి -టంగుటూరి స్మారకోపన్యాసం" కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలనం అనంతరం ప్రకాశం పంతులు చిత్రపటానికి మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, ఇతర వివిధ రంగాల ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా విచ్చేసిన మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ

మాట్లాడుతున్న ఉండవల్లి అరుణ్‌కుమార్

మహనీయులు ప్రకాశం పంతుల త్యాగాలను, ధైర్య సాహసాలను, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాణించాలని ఆకాంక్షించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ..ఆంధ్ర ప్రజల అసమాన త్యాగనిరతికి టంగుటూరి మారుపేరుగా నిలిచారన్నారు. ఎంఎల్ఎ వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అతి సామాన్య కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలు, కోఆర్టినేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

కరుమారి అమ్మన్ టెంపుల్‌లో హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్ర రాయ్

కరుమారి అమ్మన్‌ను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - భవానీపురం : రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ ఆదివారం శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ప్రత్యేక హోమంలో పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం అయన చేతుల మీదుగా వన దుర్గా శూలినీ దుర్గా సహిత శ్రీ మహా ప్రత్యంగిర హోమం నిర్వహించారు. తొలుత శక్తిపీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు, జ్ఞానేశ్వర్, శక్తిపీఠం పూజారులు హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్‌కి పీఠం సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఈ హోమంలో పాల్గొన్నారు. న్యాయమూర్తికి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆశీర్వచనాలు అందించారు.

మాట్లాడుతున్న లక్ష్మణరావు

117 జిఒ రద్దుచేయాలి ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి - తిరువూరు : జిఒ 117 రద్దు పరచి ప్రభుత్వ పాఠశాలను పరిరక్షణ చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మ ణరావు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సంద్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగానికి పెద్దఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ఒక్క డిఎస్‌సి కూడా నియామకం జరపకపోగా జిఒ 117 తీసుకువచ్చి ఉపాధ్యాయలపై పెద్ద ఎత్తున పనిభారం మోపారని ఆరోపించారు. ఈ జిఒను రద్దు పర్చాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇతర రాష్ట్రాల మాదిరిగా పాత పెన్షన్ పున రుద్ధరణ కోసం నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ ప్రభుత్వాన్ని కోరారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు కాకుండానే జీతాలు కూడా చెల్లించకుండా పని సర్ధుబాటు చేయటం చాలా తప్పు అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు నిత్యం యాప్‌లతో కుస్తీపడుతూ విలువైన బోధనా సమయాన్ని పిల్లల కోసం వినియోగించే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సుందరయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయం నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, జిల్లా సహా అధ్యక్షులు ఎం.కష్ణయ్య, డి.అపర్ణ, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.